

## సమస్యను ఆమే కొని తెచ్చుకుంది!

**రేప్ బాధితురాలిపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు**

› 7


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




### ఒలింపిక్స్‌లో క్రికెట్

లాస్‌ఏంజిల్స్ క్రీడల్లో తొలిసారి

మొత్తం ఆరు జట్లకు అవకాశం

టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు

ఐదు క్రీడాంశాలకు కొత్తగా చోటు

వివరాలు 'ఆట'లో


శుక్రవారం FRIDAY 11.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 286 || వెల (Price) రూ.6.50


చతుర్దశి

శుక్రవారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-31. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి రాత్రి 3-22 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పగలు 3-10 వరకు. వర్జ్యం: రాత్రి 12-33 నుంచి రాత్రి 2-21 వరకు. రాహుకాలం: ఉదయం 10-43 నుంచి పగలు 12-17 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-33 నుంచి ఉదయం 9-23 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-42 నుంచి పగలు 1-31 వరకు. అమృతకాలం: ఉదయం 7-08 నుంచి ఉదయం 8-55 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ట్రంప్.. ఇన్‌సైడర్ ట్రేడింగ్!



టారిఫ్‌ల వాయిదా వెనుక అనుమానాలు

స్వలాభం కోసమేనా ప్రతీకార సుంకాలు

ఇంటా బయటా వెల్లువెత్తుతున్న ఆరోపణలు

'యూ-టర్న్'కు ముందు అసలేం జరిగింది?

› 8



## పసిడి పరుగో పరుగు

› 8

**ఒక్కరోజే రూ.3 వేలు పెరిగిన ధర**

**పది గ్రాముల గోల్డ్ రూ.93,380**



## భారత్‌కు చేరుకున్న తహవ్వూర్ రాణా

ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన సూత్రధారి రాణా

ప్రత్యేక విమానంలో యూఎస్ నుంచి ఢిల్లీకి..

ల్యాండ్ కాగానే అధికారికంగా అరెస్ట్ చేసిన ఎన్‌ఐఏ

› 7



# అడవి అలుసా? చట్టం తెలుసా?

రాత్రికిరాత్రే బుల్డోజర్లతో విధ్వంసమా?

అంచనా లేకుండా చెట్లు, పక్షులు, ప్రాణులపై విరుచుకుపడ్తరా?

రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతున్నదా?



## సాధికార కమిటీ ప్రశ్నల వర్షం.. క్రిమినల్ కేసులు పెట్టాలంటూ ఆగ్రహం



గురువారం హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలిలో పర్యటించి, అడవిని నరికివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సుప్రీంకోర్టు సాధికార బృందం

- ఇక్కడ అటవీ శాఖ ఉన్నదా? పనిచేస్తున్నదా?
- కంచ భూములు ఎవరివనేది పాయింటు కాదు.. అది డీమ్డ్ ఫారెస్టా? కాదా? అనేదే మా పరిశీలన
- మీకు అటవీ రక్షణ చట్టాలపై అవగాహన ఉన్నదా?
- మీరు అడవి మీద స్వైరవిహారం చేస్తుంటే.. పోలీసులే దగ్గరుండి మరీ రక్షణగా నిలిచారా?
- ఇదంతా చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నది
- తప్పుడు సమాచారంతో కమిటీని తప్పుదోవ పట్టించాలనుకోవడం క్రిమినల్ అఫెన్సే అవుతుంది
- అధికారులపై కేంద్ర సాధికార కమిటీ మండిపాటు
- మూడు గంటలపాటు వాడీవేడిగా సమావేశం!

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ):

> 'మీకు ఫారెస్టు చట్టాల మీద కనీస అవగాహన ఉన్నదా? రాత్రికిరాత్రే అన్నేసి బుల్డోజర్లతో చెట్లు, పక్షులు, ప్రాణుల అంచనా లేకుండా విధ్వంసం చేస్తరా? ప్రత్యక్షంగా చూస్తుంటేనే గుండె తరుక్కుపోతున్నది.. మీ మీద క్రిమినల్ కేసులు పెట్టాలి. మీరు అటవీ ఆవాసం మీద స్వైర విహారం చేస్తుంటే మీకు పోలీసులు రక్షణ వలయంగా వచ్చారు. ఈ రాష్ట్రంలో అటవీశాఖ ఉన్నదా? ఇక్కడ రాజ్యాంగం నడుస్తున్నదా?'

అని రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై కేంద్ర సాధికార కమిటీ మండిపడ్డట్టు తెలిసింది. హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికార కమిటీ గురువారం కంచ గచ్చిబౌలిలోని భూములను పరిశీలించింది. కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్, సభ్యులు మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ చంద్రప్రకాశ్ గోయల్, మహారాష్ట్ర మాజీ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ సునీల్ లిమయే సుమారు గంట పాటు అడవి అంతటా తిరిగి అక్కడి వాస్తవ పరిస్థితిని అంచనా వేశారు. అడవిలోని వృక్ష › 2వ పేజీలో

### హరిత హననంపై సుప్రీం పరిశీలన

కంచ గచ్చిబౌలికి కేంద్ర సాధికార కమిటీ

చెట్లు నరికిన ప్రాంతంలో బృందం పర్యటన

తమతో కలిసి పరిశీలించాలన్న విద్యార్థుల అభ్యర్థనకు అధికారుల అనుమతి నిరాకరణ

ఉదయం నుంచి వరుస సమావేశాలతో బిజీ

విద్యార్థులు, యూనివర్సిటీ జేఏసీ, రాజకీయ పార్టీలతో కమిటీ భేటీ.. నివేదికల స్వీకరణ

ఎంసీహెచ్‌ఆర్డీలో విద్యార్థులతో సమావేశం

సర్కారు దౌర్జన్యం, పోలీసుల అక్రమ కేసులపై పూసగుచ్చినట్టు వివరించిన విద్యార్థులు › 2

## తాకట్టులో కనికట్టు

### ఆ 5 వేల కోట్లు ఏమైనయ్?




రైతుభరోసా, ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం పదివేల కోట్లు రుణం వెచ్చిస్తామని ప్రభుత్వ వర్గాలు చెప్పినట్టుగా పత్రికల్లో వచ్చిన ఓ కథనం

- కంచ గచ్చిబౌలి భూ వ్యవహారంలో అన్నీ అనుమానాలే!
- ఐసీఐసీఐకి 400 ఎకరాలు తాకట్టు పెట్టిన రేవంత్ సర్కార్
- రూ.170 కోట్ల కమీషన్ ఇచ్చి మరీ రూ.10 వేల కోట్ల రుణం
- ఆ డబ్బుతో రైతుభరోసా, ఆత్మీయ భరోసా ఇస్తామని లీకులు
- గత డిసెంబర్ 28న ప్రభుత్వ ఖాతాలోకి తాకట్టు పైసలు జమ
- భరోసాకు ఇంతవరకు రూ.5వేల కోట్లు ఖర్చుచేసిన సర్కార్
- ఇప్పటికీ సగం మంది రైతులకు, కూలీలకు అందని భరోసా
- మరి మిగిలిన రూ.5 వేల కోట్ల సొమ్ము ఎటు దారిమళ్లింది?
- అదే డబ్బుతో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించినట్టు ఆరోపణలు
- ముగ్గురి కోసం పప్పుబెల్లాల్లా పంచి పెట్టారని అనుమానాలు
- గత ప్రభుత్వ అప్పులపై తప్పుడు మాటలు .. మరి ఇప్పుడు?

సంక్షేమ పథకాలు, ఆస్తుల కల్పన, వ్యవసాయరంగ పురోగతి కోసం కేసీఆర్ ప్రభుత్వం రుణం తెస్తే.. అప్పులపై ఇప్పటికీ రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు గగ్గోలు పెడుతూనే ఉన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంకా గత ప్రభుత్వాన్ని అప్పులపై నిందిస్తూనే ఉన్నారు. అదే సమయంలో రూ.లక్షా 60 వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ ప్రభుత్వం.. ఏ సంపద సృష్టించిందో, ఏ సంక్షేమానికి సంపూర్ణంగా ఖర్చు చేసిందో అంతుపట్టని విషయంగా మారింది. కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాలపై ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ.10వేల కోట్ల రుణం తీసుకున్న ప్రభుత్వం.. అదంతా రైతుల కోసమేనని నమ్మబలికింది. ఆ మేరకు రైతుభరోసా, ఆత్మీయ భరోసా కోసం రుణం తెచ్చామని.. చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. మరోవైపు రైతుభరోసా, ఆత్మీయ భరోసా పంపిణీ సగంలోనే ఆగిపోయింది. అది పూర్తికావాలంటే డబ్బులు కావాలన్నట్టుగా సర్కారు ఇప్పుడు సన్నాయినొక్కులు నొక్కుతున్నది. రైతు పథకాలను చూపి మరీ తెచ్చిన అప్పులో రూ.5 వేల కోట్లు ఏమైనయ్? ఎటు దారిమళ్లినయ్? › 3



## రైతుకో న్యాయం, సీఎంకో న్యాయమా?

రైతు తన పొలంలో చెట్టు నరికినా జరిమానా వేస్తరు.. కంచ గచ్చిబౌలిలో వేల సంఖ్యలో చెట్లు కూల్చితే చర్యలేవి?

మూడు జింకల మృతికి కారణమైన రేవంత్‌కు ఎన్నేండ్ల శిక్ష పడాలె?.. అటవీ, రెవెన్యూశాఖలు నిద్రపోతున్నయా?

హెచ్‌సీయూ భూముల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిబంధనలనూ ఉల్లంఘించింది: హరీశ్‌రావు నిలదీత

**సుప్రీంకోర్టు సాధికార కమిటీకి 200 పేజీల నివేదిక అందజేసిన బీఆర్‌ఎస్ బృందం** › 3

## బీఆర్‌ఎస్ ముందుచూపు.. ఉపాధికి దారిచూపు

# టెక్స్‌పోర్ట్ రెడీ!

**సిరిసిల్లలో ఉత్పత్తికి సిద్ధమైన మరో వస్త్ర పరిశ్రమ**

**కేటీఆర్ చొరవతో అప్పారెల్ పార్కులో రెండో పరిశ్రమ ఏర్పాటు**

**2022లో 102 కోట్లతో ఎంవోయూ.. మూడేండ్లలో నిర్మాణం**

**1,600 మందికి ఉపాధి.. మున్ముందు మరో 2,000 మందికి!**

**ఇప్పటికే గోకుల్‌దాస్ పరిశ్రమలో 1500 మందికి ఉద్యోగాలు**

**అదే బాటలో 'టెక్స్‌పోర్ట్' సాకారం.. నేడు పరిశ్రమ ప్రారంభం**



**టెక్స్‌పోర్ట్ పరిశ్రమ విశేషాలు**

| | |
|---|---|
| పరిశ్రమ ఏర్పాటుకు అయిన వ్యయం | రూ.102 కోట్లు |
| ఏటా ఎగుమతి చేసే దుస్తుల విలువ | రూ.300 కోట్లు |
| ఎగుమతి చేసే దేశాలు | అమెరికా, యూకే |
| ఏటా తయారయ్యే దుస్తులు(పీస్‌లు) | 70 లక్షలు |
| షెడ్ల విస్తీర్ణం | 7 ఎకరాలు |
| షెడ్ల నిర్మాణానికి వ్యయం | రూ.60 కోట్లు |
| పరిశ్రమలోని కుట్టుమిషన్ల సంఖ్య | 1,000 |
| ఉపాధి పొందనున్న మహిళలు | 1,600 మంది |
| మూడేండ్లలో లభించే ఉద్యోగాలు | 2,000 |

హైదరాబాద్/రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 10(నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని పారిశ్రామికరంగంలో అగ్రగామిగా నిలపాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ రంగాల్లో వేసిన అభివృద్ధి బీజాలు ఒక్కొక్కటిగా ఫలాలు ఇస్తూనే ఉన్నాయి. వరంగల్‌లో ఏర్పాటు చేసిన ప్రఖ్యాత దుస్తుల తయారీ పరిశ్రమ 'కిటెక్స్' ఇటీవలే 25వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభించగా, ఇప్పుడు తాజాగా సిరిసిల్లలో 1600మందికి ఉపాధి కల్పించనున్న అత్యాధునిక దుస్తుల తయారీ పరిశ్రమ 'టెక్స్‌పోర్ట్' ప్రారంభానికి సిద్ధమైంది. పరిశ్రమలశాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక చొరవతో అప్పారెల్ పార్క్ సాకారమైంది. శుక్రవారం ఈ పరిశ్రమను పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నారు.

### నాడు సంకల్పం.. నేడు సాకారం


2022లో అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బెంగళూరుకు చెందిన టెక్స్‌పోర్ట్ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందం చేసుకున్నది. ఇందులో భాగంగా కేసీఆర్ సర్కారు సిరిసిల్లలోని పెద్దూరు అప్పారెల్ పార్క్‌లో టెక్స్‌పోర్ట్‌కు 7.42ఎకరాల భూమి కేటాయించింది. రూ.62 కోట్లతో 1.73 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీజీఐఐసీ బిల్ట్ టు సూట్ యూనిట్‌ను నిర్మించింది. పారిశ్రామిక షెడ్లు, విద్యుత్తు సరఫరా లాంటి మౌలిక › 12వ పేజీలో

### డీకే ఆఫీసులో విచ్చలవిడి అవినీతి

బ్రోకర్లతో నిండిన కర్ణాటక డిప్యూటీ సీఎం కార్యాలయం

అవినీతి చీడలో బీజేపీని మించిన కాంగ్రెస్ సర్కార్

కాంట్రాక్టర్ల సంఘం సంచలన ఆరోపణలు › 7





# గుట్టుగా కుడిగట్టు!

### శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ పనుల్లో ఏపీ దుందుడుకుతనం

- కేఆర్‌ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండానే కొత్త లైనింగ్ పనులు
- ఏపీ తీరుపై అభ్యంతరం తెలుపుతూ కేఆర్‌ఎంబీకి తెలంగాణ సర్కారు లేఖ
- జీబీ లింక్ పనులపైనా మళ్లీ ఫిర్యాదు
- కృష్ణా జలాల తరలింపును ఆపని ఏపీ

హైదరాబాద్, ఏప్రిల్10 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిదోపిడీ విషయంలో దుందుడుకు చర్యలు మానడం లేదు. ఇప్పటికే వివిధ రూపాల్లో నీటిని అక్రమంగా తరలించుకుపోతున్న ఏపీ సర్కార్.. ఎస్‌ఆర్‌ఎంసీ (శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్)ని సిమెంట్ లైనింగ్ చేపట్టి 89,762 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలని నిర్ణయించింది. ఆ మేరకు గుట్టుగా శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ లైనింగ్ పనులు చేపడుతున్నది. దీనిపై అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ › 12వ పేజీలో

### వరల్డ్‌బ్యాంక్ నుంచి అప్పు

# 4,150 కోట్లు

**రాష్ట్ర ప్రభుత్వానికి దశలవారీగా ఇచ్చేందుకు అంగీకారం**

**ఆరోగ్యరంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల వినియోగం**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచబ్యాంకు రూ.4,150 కోట్ల అప్పు ఇవ్వనున్నది. ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు పలు కార్యక్రమాల అమలుకుగాను రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారికి లేఖ పంపింది. రాష్ట్రంలో వైద్యరంగంలో కార్యక్రమాల అమలు, › 11వ పేజీలో